---

పండగంటి ఎన్నెలంతా చందరయ్యా దండగయ్యి పోయింది చందరయ్యా ॥2॥ చందరయ్యా చందరయ్యా

సల్లగాలి పాట ఉంది సంపంగి తోట ఉంది ॥2॥ ఆ యనక సాటు ఉండి ఎనక సాటు మాటుంది

ఇన్నున్నా నా సెంత సిన్నాది లేకుంటే ॥2॥ ఎన్నెలేమి సేసుకోను చందరయ్యా

ఈ వేడినంతా యాడ దాసుకోను చందరయ్యా

పండగంటి ఎన్నెలంతా చందరయ్యా అబ్బా దండగయ్యి పోయింది చందరయ్యా చందరయ్యా చందరయ్యా

సనజాజి పందిరుంది తొలిరోజు తొందరుంది ॥2॥ సోకైనవాడి సూపు సోకి సోకి సొద పెడుతుంది

ఇన్నున్నా నా సెంత సిన్నోడు లేకుంటే ॥2॥ ఎన్నెలేమి సేసుకోను చందరయ్యా

ఈ వన్నెలేడ దాచుకోను చందరయ్యా

పండగంటి ఎన్నెలంతా చందరయ్యా దండగయ్యి పోయింది చందరయ్యా

చందరయ్యా చందరయ్యా చందరయ్యా చందరయ్యా

www.telugulyrics.org